

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 281 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 22-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు

## పనిని నిర్లక్ష్యం చేస్తే వేటే..!



- మార్చికల్లా ఎడ్యుకేషన్ హబ్ పూర్తి కావాలి - తెలిసిన వారైనా అలసత్వాన్ని ఉపేక్షించను - అనుకున్నట్లు చేయకుంటే సిబ్బంది సస్పెన్షనే - హబ్ అద్భుతమని చెప్పాం.. ఇక్కడేం లేదు - కొడంగల్ హబ్ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి - శనివారం లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశం

**కొడంగల్, జులై 21 (వన్‌నేషన్):** కొడంగల్ నియోజకవర్గంలో తాను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎడ్యుకేషనల్ హబ్‌లోని వివిధ విద్యాసంస్థల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ముందు అనుకున్న డెడ్‌లైన్ ప్రకారం 2027 మార్చి కల్లా హబ్‌లోని విద్యాసంస్థల నిర్మాణం పూర్తి కావాల్సిందేనని స్పష్టం చేశారు. అందుకు తగిన విధంగా నెలవారీ లక్ష్యాలు నిర్ణయించుకొని పని చేయాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా పని చేయని వారెవరినైనా వెంటనే సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు చెప్పారు. మంగళవారం ఆయన హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్‌లో వివిధ విద్యా సంస్థల నిర్మాణ పనులను పరిశీలించారు. యంగ్ ఇండియా, ఇంజనీరింగ్, వెటర్నరీ, మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫిజియోథెరపీ కళాశాలల భవన నిర్మాణ పనులను దగ్గరకు వెళ్లి పరిశీలించారు. పనులు నత్తనడకన సాగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక మీదట మరో లెక్క. అనుకున్న పని జరగకపోతే ఊరుకోను" అన్నారు. కాగితాలపై నివేదికలు చూపిస్తే సరిపోదని, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించాలని స్పష్టం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు తనకు తెలిసిన వారైనా పని చేయకపోతే ఫలితం అనుభవించక తప్పదని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

## 123 మునిసిపాలిటీల్లో ఒకే దఫా ఎన్నికలు!

- కోర్టు కేసులున్న 23చోట్ల ఉపసంహారణకు చర్యలు - మంత్రి, అధికారులతో సమీక్షలో సీఎం ఆదేశాలు



**అమరావతి, జులై 21 (వన్‌నేషన్):** రాష్ట్రవ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఒకే దఫా ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పురపాలక శాఖ అధికారులను ఆదే శించినట్లు తెలుస్తోంది. మంగళ వారం ఆయన మున్సిపల్ మంత్రి నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సమాయత్తం కావాలని దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. గతంలో 100 పట్టణ స్థానిక సంస్థలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. మరో 23 మునిసిపాలిటీలకు కోర్టు కేసుల కారణంగా జరుపలేదు. ఈ కేసులు ఉపసంహరింపజేసి వీటిలోనూ ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. వార్డుల పునర్విభజన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణాల్లో మంజూరైన కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా కూడా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీలైనంత త్వరగా పట్టణాల్లో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని సూచించినట్లు సమాచారం.

## నీట్ పేపర్ లీక్ మహాపాపం

- పిల్లలను రెచ్చగొట్టడం సరికాదు - పేపర్ లీక్ బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షిస్తాం- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోదీ - ఆస్పత్రిపాలైన విద్యార్థులకు జేపీ నడ్డా పరామర్శ



**న్యూఢిల్లీ, జులై 21 (వన్‌నేషన్):** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అత్యంత ఘోరమని, మహాపాపమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ బాధ్యులను ప్రభుత్వం ఇప్పటికే కటకటాల్లోకి నెట్టిందని తెలిపారు. నిరసనలు చేపడుతున్న పిల్లలను రెచ్చగొట్టవద్దని, యువతను సరైన మార్గంలో నడిపించే అంశంలో సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. లీకేజీ బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ సమస్యను నివారించేందుకు పార్టీలకతీతంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రంతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రశ్నపత్రాల లీకేజీలను నివారించడమనేది రాజకీయ అంశం కాదని జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. మంగళ్ మిలన్ పేరిట న్యూఢిల్లీలో మంగళవారం నిర్వహించిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంపై ప్రధాని మోదీ మాట్లాడారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విలేకరులకు వెల్లడించారు. "ప్రశ్నపత్రం లీకేజీ అంశం బయటకు వచ్చిన వెంటనే స్పందించిన ప్రభుత్వం దర్యాప్తు చేపట్టి, 13 మందిని అరెస్టు చేసింది విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగకూడదనే ఉద్దేశంతో వెంటనే నీట్ రీఎగ్జామినేషన్ నిర్వహించాం. ఎలాంటి జాప్యం లేకుండా ఫలితాలు కూడా ప్రకటించాం. భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీలు జరగకుండా కఠిన చర్యలు తీసుకున్నాం.

### తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం

## ఘనంగా ఆవిర్భావం అర్చకుల హక్కుల సాధనే లక్ష్యంగా ఉద్యమం ప్రారంభం



**కొడంగల్, జులై 21 (వన్‌నేషన్):** హైదరాబాద్‌లోని సరస్వతీ పరిషత్ భవన్ వేదికగా తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం ఆవిర్భావ సభ ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని ధూప దీప నైవేద్య పథకంలో సేవలందిస్తున్న అర్చకుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, సంక్షేమమే లక్ష్యంగా ఈ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ సంఘం అధికారిక లోగోనుఆవిష్కరించిసంఘాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అర్చకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ధూప దీప నైవేద్య పథకంలో పనిచేస్తున్న అర్చకుల ఉద్యోగ భద్రత, కుటుంబాలకు రక్షణ కల్పించడం, ఎలాంటి తొలగింపులు లేకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ధూప దీప నైవేద్య అర్చకుడు ఈ సంఘానికి అండగా నిలిచి ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాదాయ శాఖలోని ఇతర అర్చకులతో సమాన గుర్తింపు, గౌరవం ధూప దీప నైవేద్య అర్చకులకు కూడా కల్పించాలని, వారిని ప్రభుత్వ అర్చకులుగా గుర్తిస్తూ దేవాదాయ శాఖ పరిధిలోకి

3లో

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# నూతనంగా ప్రారంభమైన వాత్సల్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్

**నాగోల్, జులై 21 (వన్‌నేషన్):** ఎల్. బి. నగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ మమత నగర్ లో శ్రీ వసుదైక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభమైన వాత్సల్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్. ఈ సందర్భంగా శ్రీ వసుదైక ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పిల్లలు, చిన్న





పిల్లలు జన్యువుల లోపం కారణంగా వినికిడి లోపం, రంగులు గుర్తించకపోవడం, మనుషులు, వస్తువులు స్పష్టంగా కనిపియకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలకి, తల్లిదండ్రులకి స్వాంతనని కలిగించాలనే ఉద్దేశంతో వాత్సల్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించడం జరిగినది అని పేర్కొన్నారు. లోపం ఉన్న చిన్నపిల్లలకి రకరకాల థెరపీలు, చికిత్సలు వంటివి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

### నాదర్గుల్ డివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న

# నాదర్గుల్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ కోఆర్డినేటర్ అంకం గారి వెంకటేష్ గౌడ్

**మహేశ్వరం, జులై 21 (వన్‌నేషన్):**



మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు నాదరు డివిజన్ పొలిటికల్ కోఆర్డినేటర్, మహేశ్వరం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంకం వెంకటేష్ గౌడ్ నాదరల్ పాత గ్రామపంచాయతీ కార్యాలయం నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూతులు 282 నుండి 291 వరకు గల పది బూతులకు సంబంధించిన బి ఎల్ ఓ లతో కలిసి ఎనుమరేషన్ ఫారాలను ఓటర్లకు అందజేయడం వాటిని ఎలా నింపాల్లో వివరించడం అలాగే దొంగ ఓటును మృతుల ఓటును గుర్తించే పని చేశారు. ఇప్పటికీ వరకు దాదాపు 75 శాతం జాబితా పూర్తయింది అని ఆయన పేర్కొన్నారు .ఈ సందర్భంగా అంకంగారి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఇంకా ఇన్విటేషన్ ఫారాలు అందని ఓటర్లు ఆలస్యం చేయకుండా నాదరుల పాత గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి సంబంధిత బి ఎల్ ఓ ను సంప్రదించి ఫారాలను తీసుకొని త్వరగా అందజేయాలని కోరారు.



# వైద్యుల సేవలకు ప్రశంసలు; యోగా, ఆరోగ్య అవగాహన సందేశం

**- వైద్య సేవ, యోగా ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు; రోగులకు యోగా శిక్షణ అందించారు - ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్రకు ప్రాధాన్యతనిచ్చారు; యోగాపై అవగాహన కల్పించారు - ఆరోగ్యం, సేవ, యోగా సందేశంతో వైద్యుల దినోత్సవాన్ని జరుపుకున్నారు - డాక్టర్ సి. హెచ్. సందీప్ జనరల్ ఫిజిషియన్ మరియు డయాబెటాలజిస్ట్**

**హైదరాబాద్, జులై 21 (వన్‌నేషన్):** ఆరోగ్యకరమైన భారతదేశ నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎల్లప్పుడూ సాటిలేనిది. ప్రజారోగ్యం, సంక్షేమం, అవగాహన కోసం వైద్యులు, ఆరోగ్య నిపుణులు చేసిన గణనీయమైన సేవలకు, అంకితభావంతో కూడిన కృషికి గౌరవం, కృతజ్ఞతలు, ప్రశంసలు తెలియజేశారు. నేటి కాలంలో, ఆరోగ్య సంరక్షణ కేవలం మందులకే పరిమితం కాదు; సమతుల్య జీవనశైలి, క్రమం తప్పని వ్యాయామం, యోగా మంచి ఆరోగ్యానికి కీలకమైన స్తంభాలుగా మారాయి. యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక సమతుల్యత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుంది. అందుకే వైద్య నిపుణులు ప్రజలను యోగా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తరచుగా ప్రోత్సహిస్తుంటారు.

దేశవ్యాప్తంగా ఆరోగ్యం, యోగా ప్రాముఖ్యతను కూడా నొక్కిచెప్పారు. యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా, వివిధ ఆరోగ్య సమస్యలను నివారించుకోవచ్చని, వయసు పైబడుతున్నా ఆరోగ్యకరమైన, చురుకైన, శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చని నిపుణులు నొక్కి చెప్పారు. ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ఒక ప్రత్యేక యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒక అనుభవజ్ఞుడైన యోగా నిపుణుడిని ఆహ్వానించి, హాజరైన రోగులకు మరియు వారి కుటుంబాలకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు), మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేశారు. 'డాక్టర్స్ ఇన్ ఇండియా' సందర్భంగా, వైద్యులందరి పట్ల గౌరవం మరియు కృతజ్ఞతలు తెలుపుతూ, జనరల్ ఫిజిషియన్ మరియు డయాబెటాలజిస్ట్ అయిన డాక్టర్ సి. హెచ్. సందీప్ మాట్లాడుతూ, వైద్యులు తమ జ్ఞానం, అంకితభావం మరియు సేవాభావంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. వారు కేవలం అనారోగ్యాలకు చికిత్స చేయడమే కాకుండా, ప్రజలు మెరుగైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడిపేందుకు మార్గనిర్దేశం చేస్తారు. వ్యాధులకు చికిత్స చేయడంతో పాటు, ఆరోగ్య అవగాహనను పెంచడంలో, నివారణ ఆరోగ్య సంరక్షణ చర్యలను ప్రోత్సహించడంలో మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి ప్రజలను ప్రేరేపించడంలో వారి పాత్ర చాలా కీలకమైనది.

# లక్ష్యసాధనకు ఆత్మవిశ్వాసమే ఆయుధం: బషీరా బేగం

**హైదరాబాద్, జులై 21 (వన్‌నేషన్):** ఆత్మవిశ్వాసం, అంకితభావం, కష్టపడి పోరాడే తత్వం ఉంటేనే జీవితంలో ఉన్నత విజయాలు సాధించగలమని మాజీ డీఎస్పీ, హైదరాబాద్ మహిళా జైలు మాజీ సూపరింటెండెంట్ బషీరా బేగం పేర్కొన్నారు. మలక్‌పేట్‌లోని డాన్ హైస్కూల్‌లో మంగళవారం "విద్యార్థినులు--ఉజ్వల





భవిష్యత్తు" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థినులే ముందంజలో ఉన్నారన్నారు. విద్యతో పాటు వైద్యం, ఇంజినీరింగ్, సాంకేతికత, పరిశోధన తదితర రంగాల్లో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినులు కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రతిభను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. డాన్ విద్యాసంస్థలు బాలికల విద్యకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని అభినందించిన ఆమె, తాను మహిళా జైలు సూపరింటెండెంట్‌గా ఉన్న సమయంలో మహిళా ఖైదీలతో పాటు ఉన్న ఐదేళ్లలోపు చిన్నారులకు డాన్ హైస్కూల్ ఉచితంగా విద్య అందించడం అభినందనీయమని పేర్కొంటూ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.


మహిళా ఖైదీల సాధికారత కోసం చంచల్‌గూడ మహిళా జైలు ఆధ్వర్యంలో తొలిసారిగా పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు చేపట్టిన చర్యలను కూడా ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రహ్మాన్ ఖుర్రం, షజియుల్లా ఫిరాసత్, రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా హుసైనీ తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు

**హైదరాబాద్, జులై 21 (వన్‌నేషన్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫలక్‌నుమా, హైదరాబాద్. 2026--27 విద్యా సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు క్రింది సబ్జెక్టుల్లో ఆహ్వానిస్తున్నాము : అరబిక్--2, బోటనీ (UM)--1, కెమిస్ట్రీ (UM)--1, కామర్స్--2, కామర్స్ (UM)--1, కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్--5, ఎకనామిక్స్--1, ఇంగ్లీష్--2, హిస్టరీ--1, మ్యాథమెటిక్స్--1, పొలిటికల్ సైన్స్--1, తెలుగు--1, ఉర్దూ--1, జూలజీ (UM)--1. మొత్తం పోస్టులు: 21. అర్హతలు: సంబంధిత సబ్జెక్టులో పీజీలో కనీసం 55% మార్కులు (ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 50%), NET/SLET/SET/Ph.D. అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అవసరమైతే పీజీ అర్హత కలిగిన అభ్యర్థులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. నియామకం పూర్తిగా తాత్కాలికం మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గంటల వారీ పారితోషికశీ చెలిస్తారు.. ఒక నెలలో అత్యధికంగా 72 గంటలకి మాత్రమే చెలిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాల ప్రతులతో కలిసి దరఖాస్తులను చివరి తేదీ: 24-07-2026 లోపల ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫలక్‌నుమా, హైదరాబాద్ కార్యాలయంలో సమర్పించవలెనని ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ జారీ చేసిన ప్రెస్ విజ్ఞప్తిలో తెలియచేశారు

# బీజేపీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248 ఓబీసీ కమిటీ ఏర్పాటు




**శేర్లింగంపల్లి, జులై 21 (వన్‌నేషన్):** శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248 ఓబీసీ కమిటీని డివిజన్ ఓబీసీ అధ్యక్షుడు సిహెచ్. కృష్ణ మురళి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, రాష్ట్ర ఓబీసీ నాయకుడు గోవర్ధన్ చారి, మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ మాట్లాడుతూ, ఓబీసీని మరింత బలోపేతం చేసి, పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నూతన కమిటీ సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరీ వినీత్ గౌడ్, ఎం. యాదగిరి, కామరాజు యాదవ్, బీజేపీ నాయకులు ప్రశాంత్, కవిత, సంతోష్, బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కుమార్ పరీక్షలు హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జై శ్రీరామ్! జై జై శ్రీరామ్! జై ఓబీసీ!
సిహెచ్. కృష్ణ మురళి పటేల్
ఓబీసీ అధ్యక్షుడు,
బీజేపీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-

# ఎమ్మిగనూరులో "మాకు న్యాయం చేయాలి"

# నినాదాలతో మార్మోగిన నిరసన.!!

**- రేఖ నర్సింగ్ హోమ్ ముందు ప్రజా సంఘాల ధర్నా - బాలింత మృతికి న్యాయం కోరిన బాధిత కుటుంబం...**



**ఎమ్మిగనూరు:జులై 21 డి కాసిం వన్నేషన్ ప్రతినిధి:** ఎమ్మిగనూరు పట్టణంలోని రేఖ నర్సింగ్ హోమ్‌లో వైద్య నిర్లక్ష్యం కారణంగా బాలింత మృతి చెందిన ఘటనను ఖండిస్తూ ప్రజా సంఘాల నాయకులు,బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు భారీ నిరసన నిర్వహించారు."మాకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రేఖ నర్సింగ్ హోమ్ భవనం ముందు వందలాది మంది చేరుకుని ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి గేట్లు మూసివేయడంతో నిరసనకారులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.నిరసన సందర్భంగా ఓ మహిళ తీవ్ర ఆవేదనతో స్పృహ తప్పి పడిపోగా,తోటి మహిళలు ఆమెకు ప్రథమ చికిత్స అందించి సేదతీర్చారు.పలువురు నాయకులు రోడ్డుపై కూర్చుని "మాకు న్యాయం చేయాలి"అంటూ గట్టిగా నినదించారు.




### ప్రజా సంఘాల నాయకుల ఆరోపణలు

ప్రసవం కోసం ఆసుపత్రిలో చేర్చిన బాలింతకు సరైన వైద్య సేవలు,ఆక్సిజన్ సౌకర్యం అందించకపోవడం వల్లే ఆమె మృతి చెందిందని నాయకులు ఆరోపించారు.ఘటన అనంతరం ఆసుపత్రి యాజమాన్యం వైద్య రికార్డులను మార్చి వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.డబ్బు కోసమే వైద్యం చేస్తూ పేద ప్రజల ప్రాణాలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.

### డిమాండ్లు

బాధ్యులైన వైద్యుడు మరియు నర్సింగ్ హోమ్ యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేయాలి. నర్సింగ్ హోమ్ అనుమతిని వెంటనే రద్దు చేయాలి. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం అందజేయాలి. ఈ డిమాండ్లు నెరవేరే వరకు తమ ఉద్యమాన్ని విరమించబోమని ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు. అవసరమైతే జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు.పోలీసులు నిరసనకారులతో చర్చించి వారి వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఘనంగా ఆవిర్భావం అర్చకుల హక్కుల సాధనే లక్ష్యంగా ఉద్యమం ప్రారంభం

(1వ పేజీ తరువాయి)




వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.సంఘ వ్యవస్థాపకుడు వెంగళం సంతోష్ శాస్త్రి మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా కొంతమంది సంఘాల పేరుతో అర్చకులను మోసం చేస్తూ వారి సమయం, నమ్మకాన్ని దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై అర్చకుల గొంతుకగా కొత్త సంఘం పనిచేస్తుందని, వారి సమస్యలను ప్రభుత్వానికి బలంగా వినిపించి పరిష్కారం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అర్చకుల వేతనాలు పెంచడం, సంక్షేమం కల్పించడం సంఘం ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఒరుగంటి మాధవాచార్యులు మాట్లాడుతూ, గ్రామీణ దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులకు సమయపాలన, విధుల నిర్వహణకు స్పష్టమైన విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలని సూచించారు. అర్చకుల సేవలకు తగిన గౌరవం, రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.సంఘం ఆమోదించిన ప్రధాన తీర్మానాలుసంఘంలో సభ్యత్వ రుసుము కేవలం రూ.1 మాత్రమే నిర్ణయించారు.తెలంగాణ రాష్ట్రంలోని 6,600 మంది ధూప దీప నైవేద్య అర్చకులను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకుని ప్రభుత్వ అర్చకులుగా గుర్తించాలి.

అర్చకులకు ఉద్యోగ భద్రత, కుటుంబ రక్షణ, వేతనాల పెంపు కల్పించడంతో పాటు 99 పీఆర్‌సీ అమలు చేయాలి.రాష్ట్రంలోని ధూప దీపనైవేద్యఅర్చకులందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి.దేవాలయాల సమీపంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం లేదా కుటుంబాలతో నివసించేందుకు ప్రభుత్వ క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాలి.ఈ ఆవిర్భావ సభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ధూప దీప నైవేద్య అర్చకులు, సంఘ ప్రతినిధులు హాజరై తమ సమస్యలను ఏకగ్రీవంగా వినిపించారు. అర్చకుల హక్కులు, గౌరవం, సంక్షేమం కోసం ఐక్యంగా ఉద్యమించి ప్రభుత్వంతో చర్చల ద్వారా న్యాయం సాధించాలని సమావేశం తీర్మానించింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా అర్చకుల సంక్షేమం కోసం బలమైన వేదికగా పనిచేస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# కర్మన్ ఘట్ ఆంజనేయస్వామి దేవాలయంలో కర్మన్ ఘట్ మూవీ బ్రోచర్ రిలీజ్




ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘట్ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈరోజు కర్మన్ ఘట్ మూవీ బ్రోచర్ రిలీజ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహా క్రియేషన్స్ మూవీ పాల్గొన్నారు హీరో దీక్షిత్ డైరెక్టర్ నేనే శేఖర్ ప్రొడ్యూసర్ ఐతీ బి వెంకటేశ్వరరావు. అంబాల బలరామ కృష్ణ . ముఖ్యఅతిథిగా వీర భోగ వసంత రాయులు ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే. శ్రీ వాగ్దేవి విద్యా సంగీత కళ ఆధ్వర్యంలో సంగీత నృత్యం నిర్వహించారు నాగేంద్ర యాదవ్. మరియు దివ్య మేడం. పాల్గొన్నారు ప్రొడ్యూసర్ ఐతీ బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ మహా క్రియేషన్స్ బ్యానర్ మా కుమారుడు దీక్షిత్ హీరోగా పరిచయం చేస్తూ కర్మన్ ఘట్ అనే మూవి నిర్మించబోతున్నామని ఈరోజు కర్మన్ ఘట్ ఆంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకొని బ్రోచర్ రిలీజ్. చేయడం జరిగింది. కర్మన్ ఘట్ పేరును ప్రపంచమంతా తెలిసేలా చేయాలనేది తన ఉద్దేశం అని ఎనిమిది వందల 45 సంవత్సరాల క్రితం చరిత్ర కలిగిన ఔరంగజేబు లాంటి మతవాదులను తరిమికొట్టిన ప్రసిద్ధికి ఎక్కిందని ఇటువంటి దేవాలయంలో మేము బ్రోచర్ రిలీజ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని కర్మాన్ ఘాట్ మూవీ అఖండ విజయం సాధించాలని ఆయన అన్నారు.

# ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**యాదాద్రిజిల్లా : రామన్నపేట జూలై 21, (వన్ నేషన్):** రామన్నపేట సుభాష్ సెంటర్ వద్ద అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు పున్న జగన్మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జమీరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, కొత్తపల్లి అబ్రహం కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కందిమల్ల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేష్, గుత్తా నర్సిరెడ్డి, చంద్రశేఖర్, సాల్వేర్ అశోక్ , శంబాల వెంకన్న మహమ్మద్ నాసర్, రాయిని రమేష్ , కోట సుధాకర్ లక్ష్మణ్, మహమ్మద్ రిజ్వాన్ బండ అంజిరెడ్డి, ఏటెల్లి పరమేశ్, లెంకల ప్రవీణ్, మహమ్మద్ అజార్, శోభ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అక్రిడియేషన్ లు మంజూరు




**కర్నూలు: జూలై : 21. ది కాసిం వన్ నేషన్ ప్రతినిధి :** కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ సమావేశం నిర్వహించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ జిల్లా అక్రిడియేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశంలో పాత్రికేయులకు అక్రిడియేషన్ లు మంజూరు చేశారు.వార్తలు ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ జర్నలిస్టుల అక్రిడియేషన్ కమిటీ సమావేశంలో జర్నలిస్టుల సంఘాల ( అక్రిడియేషన్ కమిటీ సభ్యులు ) నాయకులు కు సూచించారు.

# మార్కెట్ యార్డ్‌లో రైతుల పంటలకు రక్షణ కల్పించాలి

**- తార్పాలిన్లు ఏర్పాటు చేసి,అసంపూర్తి షెడ్లను వెంటనే పూర్తి చేయాలి - ఏపీ రైతు సంఘం (ఎఐకేఎస్)**



**ఎమ్మిగనూరు:జూలై 21 చేయండి యూసుఫ్ వన్ నేషన్ రిపోర్టర్ :** ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులో రైతులు తీసుకొచ్చే వ్యవసాయ ఉత్పత్తులను వర్షాల నుంచి రక్షించేందుకు తక్షణమే తార్పాలిన్లు ఏర్పాటు చేయాలని,దీర్ఘకాలంగా అసంపూర్తిగా ఉన్న షెడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సోమవారం ఏపీ రైతు సంఘం (ఎఐకేఎస్) ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.పంపన్న గౌడ్,సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్దిలేటి నాయుడు మాట్లాడుతూ,ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన రైతుల పంటలు తడిసి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.నిన్న కురిసిన స్వల్ప వర్షానికే సుమారు ఐదు క్వింటాళ్ల వేరుశనగ తడిసి దెబ్బతిన్నట్లు వారు తెలిపారు.కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగే మార్కెట్ యార్డులో రైతులకు కనీస రక్షణ కల్పించే తార్పాలిన్లు కూడా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.రైతులు ఎంతో శ్రమించి పండించిన పంటలు మార్కెట్ యార్డులో వర్షానికి తడిసి నష్టపోతుంటే రైతుల గుండె తరుక్కుపోతుందని పేర్కొంటూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి తార్పాలిన్లు ఏర్పాటు చేసి పంటలను రక్షించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, చాలా కాలంగా అసంపూర్తిగా ఉన్న షెడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలను మెరుగుపరచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బజారి నరసింహులు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు శాంతియుత నిరసన



**సంగారెడ్డి, జూలై 21, (వన్ నేషన్)** నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు మరియు కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు శాంతియుత నిరసన చేపట్టిన సందర్భంగా, పోలీసులు రాహుల్ గాంధీ గారిని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జగ్గారెడ్డి గారు పేర్కొన్నారు. ఈ అన్యాయ అరెస్ట్‌కు నిరసనగా ఈ రోజు సంగారెడ్డిలో నేషనల్ హైవే--65 దిగ్బంధానికి పిలుపునిచ్చారు. అందువల్ల సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు.

ఇట్లు : టీమ్ జగ్గారెడ్డి

# బూత్‌లను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

## బీజేపీ కేంద్ర బృందం సభ్యులు సతీష్ యాదవ్, వెంకట్ రావు



**మల్కాజిగిరి, జూలై 21 (వన్ నేషన్):** మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కాకతీయనగర్ (187వ డివిజన్)లో బూత్‌ల బలోపేతం కార్యక్రమంలో భాగంగా బీజేపీ కేంద్ర బృందం సభ్యులు సతీష్ యాదవ్, వెంకట్ రావు మంగళవారం 171, 242 బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా బూత్‌ల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఆర్. ఎం రమేష్ నుంచి క్రియాశీల సభ్యుల జాబితాను స్వీకరించి, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం, సభ్యుల చురుకైన భాగస్వామ్యం, భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొని బూత్‌లను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే సర్ కార్యక్రమం కోసం నియమితులైన బి ఎల్ ఎ -2లు, బూత్ అధ్యక్షులు మరియు ఇతర బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జేఎన్టీయూ రిజిస్టర్ కలిసిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ



**హైదరాబాద్, జులై 21 (వన్‌నేషన్):** హైదరాబాదులోని జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ జయలక్ష్మి గారిని కలిసి విశ్వవిద్యాలయంలలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అదేవిధంగా దివ్యాంగులకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా 2016 చట్టం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని దివ్యాంగులకు ఫీజులలో రాయితీలు కల్పించాలని, డిజేబుల్ సెల్ ఏర్పాటు చేయాలని. దివ్యాంగులకు అన్ని విభాగాలలో ప్రాధాన్యత కల్పించాలని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ కోరారు ఇటీవల విడుదల చేసిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియామకంలో దివ్యాంగులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల చట్టం2016 ప్రకారం ఉద్యోగాలలో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని రిజిస్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రిజిస్టర్ స్పందిస్తూ కొన్ని రోజుల సమయంలో మీ సమస్యలు పరిష్కారం చేస్తామని ఇట్టి విషయం వైస్ ఛాన్సలర్. దృష్టికి తీసుకుపోయి దివ్యాంగులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల పురం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దొరపల్లి దానమ్మ. విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర సభ్యులు ఆంజనే యులు కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో' సవాళ్లపై తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళిక




**-వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు - వేల కిలోమీటర్ల దూరపు వాతావరణ మార్పులపై గ్రామీణ స్థాయి వరకు అవగాహన - రైతాంగానికి మేలు చేసేలా ప్రత్యామ్నాయ పంటలు.. స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ - పగటి పూట సోలార్ విద్యుత్ వినియోగంతో ఆర్థిక భారం తగ్గుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క - రవీంద్రభారతిలో ప్లానింగ్ శాఖ సదస్సు.. హాజరైన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**

**హైదరాబాద్, జులై 21 (వన్‌నేషన్):** ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న 'ఎల్ నినో' వంటి మార్పులు రాష్ట్ర ప్రజలపై, ముఖ్యంగా వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ప్రభావం చూపకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం దూరదృష్టితో పక్కా ప్రణాళికలు రూపొందిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల నుంచి తెలంగాణ సంసిద్ధత వరకు" అనే అంశంపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సుకు ఆయన రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "కేవలం పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. సమస్య తీవ్రతను ముందే గ్రహిస్తే ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం సొంతంగా సరైన ప్రణాళికలు వేసుకోగలుగుతుంది." అని అన్నారు.

వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భూమధ్యరేఖా పసిఫిక్ మహాసముద్రంలో జరిగే ఉష్ణోగ్రతల మార్పులు తెలంగాణలోని చెరువులు, వాగులు, గ్రామాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో శాస్త్రవేత్తల ద్వారా విశ్లేషింపజేసి, సమర్థవంతమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, సాగునీటితో పాటు పశువులు, పక్షులు మరియు అడవి జంతువుల నీటి, ఆహార అవసరాలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. వ్యక్తిగత, కుటుంబ, గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిల్లో ఎవరికి వారు సంసిద్ధమయ్యేలా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ?వర్షాభావ పరిస్థితులు ఎదురైనా రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు నిపుణుల సూచనల మేరకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రత్యక్ష ప్రసారాల ( ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంలో టీవీ ఛానెళ్లు తమ సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాయని అభినందించారు.

మన జీవన విధానంలో విద్యుత్ అత్యంత ప్రధానమైనదని, ఎల్ నినో వల్ల పెరిగిన డిమాండ్‌ను తట్టుకునేందుకు ప్రభుత్వం అత్యంత సమర్థవంతమైన 'ఎనర్జీ మేనేజ్‌మెంట్' అమలు చేస్తోందని వివరించారు. పగటి పూట విరివిగా, తక్కువ ధరకు లభించే సౌర విద్యుత్‌ను (సోలార్ పవర్) గరిష్టంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలపై, ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సోలార్ సమయాన్ని సమర్థవంతంగా వాడుకుంటూ, తదుపరి అవసరాలకు థర్మల్ విద్యుత్‌ను క్రమబద్ధంగా వినియోగించడం ద్వారా గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడుతున్నామని స్పష్టం చేశారు.

## వర్షాకాలంలోనూ 'వేసవి' స్థాయి డిమాండ్

ఉష్ణోగ్రతలు పెరగడంతో పగలు, రాత్రి అనే తేడా లేక ఫ్యాన్లు, ఏసీలు, లైట్లు, బోర్‌వెల్స్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల వాడకం భారీగా పెరిగిందన్నారు. సాధారణంగా వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుంది, కానీ ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో ప్రస్తుత డిమాండ్ ఏప్రిల్ (వేసవి) నాటి గరిష్ట (పీక్) స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సీజన్లకు అనుగుణంగా విద్యుత్ వినియోగంలో మార్పులు వస్తున్నాయని, పెరిగిన అవసరాలకు తగ్గట్టుగా ఎనర్జీ ప్లానింగ్ రూపొందించుకోవడంలో తెలంగాణ ముందుంటుందని తెలిపారు. ఏసీలు, ఫ్యాన్లు, మోటార్ల వాడకంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విషయ నిపుణులను ఆహ్వానించి ఈ సదస్సును ఏర్పాటు చేసిన ప్లానింగ్ శాఖను ఉప ముఖ్యమంత్రి అభినందించారు. వ్యవసాయ, విద్యుత్, సాగునీటి భూగర్భ జల శాఖలతో పాటు అనుబంధ శాఖలన్నింటినీ సమన్వయం చేసుకుని సదస్సును నిర్వహించడం ప్రణాళికా శాఖ ప్రతిభకు, సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. ?ఇటువంటి అవగాహన సదస్సులను భవిష్యత్తులో జిల్లాల వారీగా కూడా నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేస్తూ పూర్తి స్థాయి చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాలనాధికారులు తమ విధులతో పాటు సమాజానికి మేలు చేసే ఇటువంటి అంశాలలో ప్రజలను చైతన్యవంతం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఐఏఎస్ అధికారులు దివ్య దేవరాజన్, గోపి, జితేష్ వి పాటిల్ ప్లానింగ్ డైరెక్టర్ రూఫాస్ దత్తం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**